# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 52 గురువారం 02.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## రేపటి నుంచి పెద్దఎత్తున గ్రామసభలు జరపాలి



హైదరాబాద్ :తెలంగాణ కెరటం: ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్దఎత్తున నిర్వహించాలని కలెక్టర్లను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామసభలను రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామసభలో చదివి వినిపించాలని సూచించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ రెండు నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు.

# పురస్కారాల.. పంచాయతీ!

జాతీయ పురస్కారాల్లో తెలంగాణ హవా

రెండు పంచాయతీలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు

మోతుకుపల్లి పంచాయతీకి "గుడ్ గవర్నెన్స్"

"విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ"గా ఫసల్వాడికి పురస్కారం

అవార్డులపై మంత్రి సీతక్క హర్షం



గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ "గుడ్ గవర్నెన్స్" విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ "విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ" విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. తెలంగాణ కెరటం:

# లింగమయ్యా.. వస్తున్నాం!

## తెలంగాణ అమర్‌నాథ్ యాత్ర షురూ

**దర్శించుకునేందుకు తరలివస్తున్న భక్తులు**

**నల్లమల అభయారణ్యంలో సాహస యాత్ర**

**మూడు రోజులు జరిగే సలేశ్వరం జాతర**

**అన్నిరకాల ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

2





తెలంగాణ అమరనాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం జాతర ప్రారంభమైంది. చైత్ర శుద్ధ పౌర్ణమి నుంచి మూడు రోజులపాటు ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తారు. చెంచుల ఆరాధ్యదైవమైన లింగమయ్యను దర్శించుకునేందుకు ఏపీ, తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తున్నారు. దట్టమైన అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో ఎత్తైన కొండల నుంచి జాలువారే అందమైన జలపాతానికి దిగువన వెలసిన లింగమయ్యను దర్శించుకుని తరిస్తారు. ఏటా మూడు రోజులు మాత్రమే జరిగే జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.

## కాగ్ నివేదికతో ఆర్థిక విధ్వంసం బట్టబయలు



**హైదరాబాద్ :తెలంగాణ కెరటం:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందనీ, రోజువారీ ఖర్చుల కోసం ఆర్బీఐ దగ్గర చేయి చాచాల్సిన దుస్థితి తీసుకువచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాగ్ నివేదికతో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం బట్టబయలైం దనీ, ఇంతటి ఆర్థిక సంక్షోభంలో కూడా మిగులు బడ్జెట్ అని చెప్పుకోవటం ప్రజలను మోసగించటమేనని ఆమె విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి రాకముందు "సంపద పెంచుతాం.. పేదలకు పంచుతాం" అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఖర్చులకు కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద చేయిచాచాల్సిన పరిస్థితి తెచ్చారని మండిపడ్డారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రెండు రోజులు మినహా మిగతా అన్ని రోజులు ఆర్బీఐ నుంచి చేబదులుగా డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని నెట్టుకు వచ్చిందని తెలిపారు. ఏడాది కాలంలో రూ.1.30 లక్షల కోట్లు చేబదులు అప్పులు తెచ్చి సర్కారును నడిపించటమంటే కచ్చితంగా అది చేతకానితనమేనని విమర్శించారు. తెచ్చిన అప్పుల్లో మరో రూ.6వేల కోట్లు ఆర్థిక సంవత్సరం ముగిసినా చెల్లించలేదనే విషయాన్ని కాగ్ బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. నెలకు రూ.12 వేల కోట్ల సొంత ఆదాయం ఉన్న తెలంగాణలో రోజువారీ కనీస అవసరాల కోసం రూ.1.38 కోట్ల బ్యాలెన్స్ కూడా మెయింటెన్ చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు.

# పురస్కారాల.. పంచాయతీ!

## జాతీయ పురస్కారాల్లో తెలంగాణ హవా

- రెండు పంచాయితీలకు ప్రతిష్టాత్మక అవార్డులు
- మోతుకుపల్లి పంచాయతీకి "గుడ్ గవర్నెన్స్"
- "విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ"గా ఫసల్వాడికి పురస్కారం
- అవార్డులపై మంత్రి సీతక్క హర్షం




తెలంగాణ కెరటం: గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ పంచాయతీలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు' రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలను వరించాయి. వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలానికి చెందిన మోతుకుపల్లి గ్రామ పంచాయతీ "గుడ్ గవర్నెన్స్" విభాగంలో జాతీయ అవార్డును దక్కించుకోగా, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ "విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ" విభాగంలో అత్యుత్తమ పురస్కారాన్ని సాధించింది. గ్రామ స్థాయిలో అత్యంత పారదర్శకమైన పరిపాలన అందించడం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయడం , మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయి.

### సీతక్క హర్షం


జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ఈ గౌరవం దక్కడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన , మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న పటిష్టమైన చర్యలకు ఈ అవార్డులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ అద్భుత విజయాన్ని సాధించిన మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది , గ్రామస్థులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు రాష్ట్రంలోని ఇతర పంచాయతీలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచి జాతీయ స్థాయిలో తెలంగాణ కీర్తిని చాటాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.



# లింగమయ్యా.. వస్తున్నాం!

## తెలంగాణ అమర్‌నాథ్ యాత్ర షురూ


- దర్శించుకునేందుకు తరలివస్తున్న భక్తులు
- నల్లమల అభయారణ్యంలో సాహస యాత్ర
- మూడు రోజులు జరిగే సలేశ్వరం జాతర
- అన్నిరకాల ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం







తెలంగాణ అమరనాథ్ యాత్రగా పేరుగాంచిన సలేశ్వరం జాతర ప్రారంభమైంది. చైత్ర శుద్ధ పౌర్ణమి నుంచి మూడు రోజులపాటు ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తారు. చెంచుల ఆరాధ్యదైవమైన లింగమయ్యను దర్శించుకునేందుకు ఏపీ, తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తున్నారు. దట్టమైన అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో ఎత్తైన కొండల నుంచి జాలువారే అందమైన జలపాతానికి దిగువన వెలసిన లింగమయ్యను దర్శించుకుని తరిస్తారు. ఏటా మూడు రోజులు మాత్రమే జరిగే జాతరకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.

తెలంగాణ కెరటం:



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఎత్తైన కొండల నడుమ, అందంగా జాలువారే జలపాతాల దిగువన వెలసిన చెంచుల ఆరాధ్య దైవం లింగమయ్య జాతర ప్రారంభమైంది. ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా కేవలం మూడు రోజులు మాత్రమే సలేశ్వరం జాతర జరుగుతుంది. నాలుగైదు కిలోమీటర్ల మేర కొండలు, ఎక్కిదిగి కాలినడకన స్వామివారి దర్శనం చేసుకోవడం ఈ జాతర ప్రత్యేకత. ఏటా ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తుంటారు. కేవలం మూడు రోజులు మాత్రమే స్వామివారి దర్శనార్థం అటవీశాఖ భక్తులను అనుమతి ఇస్తుంటారు. సలేశ్వరం జాతరకు రావాలనుకునే భక్తులు ముందుగా నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరుకు చేరుకోవాల్సి ఉంటుంది. అక్కడి నుంచి 17 కిలోమీటర్ల దూరంలో ఫర్హా బాద్ చేరుకుని పులుల అభయారణ్యంలోకి ప్రవేశించాలి. సుమారు 15 కిలోమీటర్లు ప్రయాణిస్తే రాంపూర్ పెంట వస్తుంది. వాహనాలు అక్కడి వరకే అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం అక్కడి వరకే వెళ్తాయి. అక్కన్నుంచి మరో ఒకటిన్నర కిలోమీటర్లు ఆటోల్లో సలేశ్వరానికి చేరుకోవచ్చు. తరువాత సుమారు నాలుగు కిలోమీటర్ల మేరు కాలినడక, దట్టమైన అటవీ ప్రాంతంలో కొండలు ఎక్కి దిగితూ ఎత్తైన జలపాతం దిగువకు చేరుకోవాలి. అక్కడే కొండల నడుమ వెలసిన స్వామివారిని చేరుకుని దర్శించుకుని తిరుగు పయనమవ్వాలి.





### జాతర కోసం ప్రత్యేక ఏర్పాట్లు

అడవికి, వన్యప్రాణులకు ఎటువంటి నష్టం కలగనిరీతిలో అధికారులు జాతర కోసం ఏర్పాట్లు చేశారు. వాహనాలు వెళ్లే వరకు రహదారుల్ని మరమ్మతు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం చిన్నచిన్న బైపాస్‌లు సిద్ధం చేశారు. వాహనాల, భక్తుల రద్దీని డ్రోన్ల సాయంతో తెలుసుకోనున్నారు. బందోబస్తు కోసం 300 మందికి పైగా పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నారు. భక్తుల వైద్య సేవలకు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి నేతృత్వంలో అప్పాయిపల్లె, రాంపూర్ పెంట, సలేశ్వరం లోయలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. జిల్లా ఉప వైద్యాధికారి పర్యవేక్షణలో 3 రోజులు 24గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు రాంపూర్ పెంట, పుల్లాయిపల్లె, ఫర్హాబాద్ చౌరస్తాలో అంబులెన్సులను సిద్ధం చేశారు. గతేడాది 3 లక్షల వరకు భక్తులు లింగమయ్య స్వామిని దర్శించుకున్నారు. ఈసారి అదే సంఖ్యలో భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఫర్హాబాద్ చౌరస్తా, పుల్లాయిపల్లె, రాంపూర్ పెంటలో అన్నదాన శిబిరాలు, చెప్పులకుర్వ వద్ద నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు.

## లింగంపేట్ శ్రీ శ్రీ శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన -టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: లింగంపేట్ మండల కేంద్రంలోని లింగంపేట్ శ్రీ శ్రీ శ్రీ ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కుంభ భిషేకం అయ్యప్ప శిఖరం పైన కల్చ పూజ చేసారు అయ్యప్ప భక్తులతో కలిసి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో,జిల్లా అధ్యక్షులు,ఏలే మల్లికార్జున్, లింగంపేట్ మండల్ అధ్యక్షులు, బుర్ర నారా గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, సాయి బాబా,కోటి,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,అరుణ్,పందు శ్రీకాంత్,శేఖర్, ఉన్నారు.

## పెద్దకొత్తపల్లి పీహెచ్సీని అకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్వో డిఎంహెచ్వో



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1):నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ, విధానం రికార్డుల నిర్వహణ ఔషధాల అందుబాటు తదితర అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు. వైద్యులు మరియు సిబ్బందితో సమావేశమై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వారు వివరించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ దించాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అవసరం లేకపోతే బయటికి వెళ్ళవద్దని బయటికి వెళ్లాల్సినప్పుడు తెల్లని దుస్తులు ధరించడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ స్వామి, సి హెచ్ ఎ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ భాగ్యమ్మ, ఫార్మసిస్ట్ సంపత్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరిక



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్01 వికారాబాద్: వేసవి కాలాన్ని ఆసరాగా చేసుకుని లాభాల కోసం ప్రజల ప్రాణాలతో ఆడుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా కల్తీ వ్యాపారాలపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడితే ఉపేక్షించేది లేదని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలని ఆమె కోరారు.

**తాండూరులో కల్తీ ఐస్ క్రీమ్ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు**

హాప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కల్తీ ఐస్ క్రీమ్స్ తయారు చేస్తున్న కేంద్రాలపై వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా బృందం మంగళవారం పట్టణంలోని పలు తయారీ యూనిట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్న తయారీ కేంద్రాలను గుర్తించారు. నిందితులు మహ్మద్ అఫ్సర్, డి. శ్రీనివాస్ ఐస్ క్రీమ్ తయారీలో నిషేధిత పారిశ్రామిక రంగులు గడువు ముగిసిన ముడి సరుకులను వాడుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. భారీగా నిల్వ ఉంచిన కల్తీ సామగ్రిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసులు నమోదు చేశారు.

## తాగునీరు వృథా.. అధికారుల తీరుపై 'లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ్ రావు తీవ్ర ఆగ్రహం!



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 1: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం పరిధిలోని 8వ డివిజన్ కొరెముల నుండి బాచారం వెళ్లే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నగర్ రహదారిపై గత పది రోజులుగా తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సింగ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది రోజుల క్రితం పైప్‌లైన్ పగిలి రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో అటు వాహనదారులు, ఇటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని మరియు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. నీరు నిలవడం వల్ల దెబ్బతింటున్న బి.ఆర్. అంబేద్కర్ నగర్ రహదారిని పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సలేశ్వరం జాతకు పోటెత్తిన జనం భక్తి, సాహసం, ధైర్యంతో కూడిన యాత్ర సలేశ్వరం



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నల్లమల అడవి ప్రాంతంలో బుధవారం నుంచి సలేశ్వరం కు వెళ్లే భక్తులు పోటెత్తారు. భక్తి సాహసం ధైర్యంతో కూడిన మరో అమర్నాథ్ యాత్రగా భావించే సలేశ్వరం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రైవేట్ వాహనాల్లో అడవి ప్రాంతంలోని రాంపూర్ చెంచు పెంట వరకు వెళ్లి అక్కడి నుండి 4,5 కిలోమీటర్లు కొండకోనల్లో లోయల్లో వెలసిన లింగమయ్య స్వామి దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తూ వస్తున్నాం లింగమయ్య అంటున్న వారి ఆర్తనాధాలతో లోయలో మార్మ్రగుతోంది. నల్లమల దట్టమైన అడవిలో కొలువురిన సలేశ్వరం లింగమయ్య జాతరకు నాలుగు కిలోమీటర్ల కాలినడకన వెళ్లి కొండలు, గుట్టలు, లోయలు, జలపాతాలు, దాటుకుంటూ లోయలో వెలసిన లింగమయ్య స్వామిని దర్శించుకుంటున్నారు. చిన్న పెద్ద మహిళలు పిల్లలతో సహా బయలుదేరి వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నారు. నాగర్ కర్నూల్ అచ్చంపేట ఆర్టీసీ డిపోలో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. రాంపూర్ చెంచుపెంట వద్ద స్వచ్ఛంద సంస్థలతో త్రాగునీరు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## క్రైస్తవులపై దాడిని ఖండిస్తున్నాం పటాన్చెరువు నియోజకవర్గ పాస్టర్ల కమిటీ అధ్యక్షులు వేలేటి ప్రశాంత్ లీగల్ ఇన్చార్జి అడ్వకేట్ ఆర్తి



తెలంగాణ కెరటం ఏప్రిల్ 01 హత్నూర మండల్ పటాన్చెరువు నియోజకవర్గ పాస్టర్ల కమిటీ అధ్యక్షులు వేలేటి ప్రశాంత్ లీగల్ అడ్వకేట్ ఆర్తి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి లో ఆదివారం క్రైస్తవుల పై జరిగిన దాడిని ఖండిస్తూ మన దేశంలో ప్రతి మనిషి ఆర్టికల్ 25 ప్రకారం తన మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు ఉందని క్రైస్తవులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని అవసరమైతే అన్ని సంఘాలతో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని క్రైస్తవులంటే నిద్రపోతున్న సింహాలు అని మా జోలికి వస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు ఈ విషయం హత్నూర ఎస్సై శ్రీధర్ ని వివరణ కోరగా వారు మాట్లాడుతూ దాడి చేసిన వారిని రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు మా పరిధిలో ఎక్కడైనా దాడులు జరుగుతే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని వారిపై చట్టపరంగా శిక్ష పడేలా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు క్రిస్టియన్ పాస్టర్స్ నియోజకవర్గం అధ్యక్షులు వేలేటి ప్రశాంత్ లీగల్ ఇంచార్జ్ అడ్వకేట్ ఆర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ జనరల్ సెక్రెటరీ జోసెఫ్ పాస్టర్ అబ్రహం డేవిడ్ డానియల్ శ్యాంబాబు యూత్ కోఆర్డినేటర్ బి.ఎస్.పి ఇంచార్జ్ ప్రశాంత్ దాదాపు 100 మంది పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

## మహిళలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : రాష్ట్ర మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కొనియాడారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని 17,వార్డు గంగంపేటలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మండ జ్యోతి నూతన గృహప్రవేశానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ప్రత్యేక పూజలు చేసి లబ్ధిదారు యజమాని మండ జ్యోతికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడి పెద్ద పెద్ద భవంతులు కట్టుకున్నారే తప్ప పేద ప్రజల అభివృద్ధి గురించి ఎన్నడూ ఆలోచించలేదన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవాడి స్వంత ఇంటి కల నెరవేర్చి, రాష్ట్రంలో ప్రతి మహిళలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇంటి యజమాని మండ జ్యోతి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మా స్వంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. జువ్వాడి నర్సింగరావు, స్థానిక వార్డు కౌన్సిలర్ సోగ్రబి, నాయకులు అక్బర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్, విజయ్, సమిద్, తబ్రేజ్, రమేష్, రాములు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి మంత్రి జూపల్లి కృష్ణారావు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1): అభివృద్ధి పనులను మేఘవంతం చేయాలని పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం అమ్మాయిపల్లి,పెద్దదగడ గ్రామాలలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలు సంక్షేమ పథకాల అమలు తీరు లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాలపై మంత్రి సమీక్షించారు. స్థానిక అధికారులు ప్రజలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. గ్రామస్తులు తమకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చి వివరించారు. వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచడమే కాకుండా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అలాగే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో సమస్యల గురించి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొక్కు గంగాధర్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్ తల్లి కొక్కు హన్మక్క ఇటీవల మృతుల చెందగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి గురువారం 37,వ వార్డు కౌన్సిలర్ కోక్కు అనిత గంగాధర్ లను పరామర్శించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి వెంట హైదరాబాద్ బిజెపి నాయకులు, జిల్లా బిజెపి నాయకులు వున్నారు.

## వంగిపోయిన చలువ పందిరి యధావిధిగా ఏర్పాటు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : కొండ గట్టులో శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థము వేసిన చలువ పందిరి బుధవారం రోజున తెల్లవారు జామున 4.00 గంటల సమయంలో గాలివానకు పాక్షికంగా వంగిపోగా, భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అట్టి వంగిపోయిన చలువ పందిరిని తిరిగి యధావిధిగా ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు.

## ప్రకృతి ఒడిలో కొలువైన సలేశ్వరం లింగమయ్య జాతర ప్రారంభం

**అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల అరణ్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సలేశ్వరం జాతరకు బుధవారం భక్తులు పోటెత్తారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు అడవి మార్గంలో సాహసయాత్రగా గుర్తింపు పొందిన క్షేత్రంగా ఎత్తైన కొండలు, జలపాతాల మధ్య వెలసిన లింగమయ్య స్వామి ఆలయం,లోయలను దాటుతూ భక్తులు చేసే ప్రయాణం ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. వేలాది మంది భక్తులు స్వామి దర్శనార్థం తరలివెళున్నారు. ప్రకృతి సోయగాల మధ్య భక్తి పరవశంతో భక్తులకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ జాతర ఆధ్యాత్మిక వాతావరణంలో జాతర కొనసాగనుంది.

# పటాన్ చెరువులో వేడెక్కుతున్న రాజకీయాలు

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సవాల్ విసిరిన కాటా శ్రీనివాస్ గౌడ్**



తెలంగాణ కెరటం ఏప్రిల్ 01 పటాన్చెరువు నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం లో రాజకీయాలు వేడెక్కుతున్నాయి మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పై చేసిన ఆరోపణలకు బుధవారం కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ క్రింది విధంగా చాలెంజ్ చేశాడు పటాన్ చేరులో నువ్వా నేనా తేలిపోవాలి ఇక నీకు దమ్ము ధైర్యం ఉంటే,రేపు (గురువారం) 11 గంటలకు బిరంగూడ శివాలయం దెగ్గరకు రా తేల్చుకుందాం నువ్వు చేసినా అక్రమాలపై పక్క సాక్షలతో శివాలయంలో శివుని సాక్షిగా నిరూపిస్తా నాపైన నువ్వు చేసినా ఆరోపణలు దమ్ముంటే నిరూపించు నువ్వు మనిషి పుట్టుక పుడితే,నా సవాల్ స్వీకరించి రేపు శివాలయం దెగ్గరకు రా నువ్వు రాకపోతే నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు,, ఇక ప్రేస్ మీట్ లు వద్దు,డైరక్ట్ పేస్ టు పేస్ తేల్చుకుందాం,, అన్నింటికి సమాధానం రేపు 11 గంటలకు బీరంగూడ శివాలయం దగ్గరికి రావాలనే తెలిపారు.


# హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**మూడు రోజుల పాటు ఘనంగా వేడుకలు కొండగట్టు ఆలయ ఈవో అంజనా రెడ్డి**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు కొండగట్టు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న చిన్న జయంతి ఉత్సవాలకు ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించారు. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యార్థ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేసి, ఎక్కడా నీటి కొరత లేకుండా చూసుకున్నారు. రవాణా సౌకర్యం కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపనున్నారు. భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించి, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైద్య సేవల పరంగా అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు అంబులెన్సు సిద్ధంగా ఉంచి, వైద్య బృందాలు నిరంతరం విధుల్లో ఉంటాయని తెలిపారు. భక్తులకు ఉచిత వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేశారు. భద్రతా చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, భద్రతా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, వేదపా రాయణం, నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందేలా చేయడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నారు.

# భార్యాభర్తల మధ్య విభేదాలు భర్త అనుమానాస్పద మృతి దర్యాప్తు చేపట్టిన కీసర పోలీసులు



తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 మేడ్చల్ జిల్లా కీసర మండలం అహ్మద్ కూడా లోని శ్రీ లక్ష్మి ఎంక్లేవ్ కు చెందిన శ్రీమతి పి. వీణపాణి మరియు ఆమె భర్త జోసెఫ్ వినోద్ కుమార్ మధ్య గత కొంతకాలంగా విభేదాలు మరియు గొడవలు కొనసాగుతున్న నేపథ్యంలో, తేదీ: 31.03.2026 న ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. అదే రోజు సాయంత్రం సుమారు 7:30 గంటలకు శ్రీ పసల ఆరోగ్యమయ్య కీసర పోలీస్ స్టేషన్‌కు హాజరై, తన కుమారుడు డా. పసల జోసెఫ్ వినోద్ కుమార్ (వయసు: 40 సంవత్సరాలు) డాక్టర్ తన భార్య వీణపాణి చేత మానసిక వేధింపులకు గురై, తేదీ: 31.03.2026 న మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు ఔటర్ రింగ్ రోడ్, రాంపల్లి దాయరా వద్ద తన కారులో గుర్తుతెలియని ఇంజెక్షన్ ద్వారా ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయగా, కీసర పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేయబడింది. ప్రస్తుతం ఈ రెండు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. మరణించిన జోసెఫ్ వినోద్ కుమార్ మృతదేహానికి పోస్టుమార్టం పరీక్ష (ఫ్రావీజు) నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించబడింది. ఈ రెండు కేసులను అనుసంధానించి, సంబంధిత అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, సాక్ష్యాధారాల ఆధారంగా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కీసర ఎస్ హెచ్ ఓ ఆంజనేయులు తెలిపారు.

# నేడు జిల్లాకు మంత్రుల రాక

**పర్యటన సందర్భంగా విస్తృత ఏర్పాట్లు**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1): నాగర్ కర్నూల్ జిల్లాలో నేడు గురువారం రాష్ట్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ లు గురువారం జిల్లాలో పర్యటించనున్నారని. మంత్రులు అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని పదర మండలం మద్దిమడుగు గ్రామానికి చేరుకుని, ప్రసిద్ధ మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయం లో స్వామి దర్శనం చేసుకోనున్నారు. అనంతరం అక్కడే అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, మంత్రులు హైదరాబాద్‌లోని మంత్రి నివాసం నుండి ఉదయం 08-10,బయలుదేరి, బేగంపేట్ విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా ప్రయాణం ప్రారంభించి, ఉదయం 8:30 గంటలకు మద్దిమడుగు గ్రామానికి చేరుకోనున్నారుని కలెక్టర్ తెలిపారు.మంత్రుల పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయొద్దు ఎఐటీయుసి డిమాండ్




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1): కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుండి అమలు పరుస్తున్న ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం ఏఐటీయూసీ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు రాకముందు మరియు బ్రిటిష్ వారి హాయంలో కార్మికులకు ఎలాంటి పనిగంటలను నిర్ణయించకుండా 14 మరియు 16 గంటలు పని చేయించుకుంటున్న సందర్భంలో భారతదేశ కార్మికులు పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని భారతదేశంలో అమలు అయ్యేలా చేసుకున్నారని. ఉద్యోగుల భద్రత, నష్టపరిహారపు బిల్లు మరియు జీతభత్యాల బేరసారాల చట్టం లాంటి తదితర చట్టాలను బ్రిటిష్ హాయంలో కార్మిక సంఘాల పోరాటం వల్ల సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఆ చట్టాల వల్ల ఇప్పటివరకు కార్మికులు 8గంటల పని, భద్రత మరియు జీతభత్యాల పెంపు కోసం యూనియన్ల ఆధ్వర్యంలో చర్చలు జరిగేవి దీనివల్ల భారతదేశంలో ఉన్నటువంటి కోట్లాదిమంది కార్మికులకు ఉపయోగం జరిగేదనీ కానీ నేడు కేంద్ర ప్రభుత్వంతీసుకొచ్చినటువంటి నూతన నాలుగు లేబర్ కోడ్ల వల్ల పని గంటలను 8 నుండి 12 గంటల వరకు పెంచారని, ఉద్యోగుల భద్రతను గాలికి వదిలేశారని, జీతాల పెంపు కోసం చర్చించే విధంగా లేకుండా చేసి ఉద్యోగులు యాజమాన్యాల దయాదాక్షిణాలతో పనిచేసే విధంగా నూతన లేబర్ కోడ్ లు ఉన్నాయని కాబట్టి వెంటనే నూతన లేబర్ కోడ్లను అమలుపరచకుండా పాత 29 కార్మిక చట్టాలని అమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉద్యోగస్తులు ఈ బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను తెలుసుకొని రానున్న రోజుల్లో బిజెపికి గట్టి బుద్ధి చెప్పాలని లేకపోతే మన భవిష్యత్తు తరాలు 12 గంటల నుండి 16 గంటల వరకు కూడా చేసే విధంగా చట్టాలు ఈ కేంద్ర ప్రభుత్వం చేసే ప్రమాదం కనిపిస్తుందని ఇది ఒక్కరి సమస్య కాకుండా ప్రతి ఒక్కరికి సమస్యగా భావించి ప్రజలలో ముఖ్యంగా కార్మికులలో బిజెపి చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి జరుగుతున్న అంశాలను వివరించి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని, పోరాటాలు చేయడం వల్ల ప్రజలకున్న బానిస సంకెళ్లు తొలగించబడి అందరూ సమానంగా జీవించే హక్కు కాపాడబడుతుందని అన్నారు.కావున ప్రతి ఒక్కరు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలను ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, నాయకులు బండి లక్ష్మీపతి,గొర్ల సత్యం,ఈర్ల హుస్సేన్ కొత్త రామస్వామి,వాడాల బాల పీర్ కే చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది సహజమే ఎక్కల్ దేవి భాస్కర్ పదవీ విరమణోత్సవంలో వక్తలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమేనని, అయితే విధి నిర్వహణలో ఉద్యోగి చేసిన విశిష్ట సేవలకు చిరస్మరణీయ గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వర్తించిన ఎక్కల్ దేవి భాస్కర్ బుధవారం పదవీ విరమణ పొందిన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతర శేష జీవితం సుఖశాంతులతో, కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల పదవీ విరమణ ఆయా శాఖలకు తీరని లోటుగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన అటెండర్ ఎక్కల్ దేవి భాస్కర్ ను పలువురు శాలువాలతో సన్మానించి, బహుమతులు అందించారు.

**నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితానికి ఇక విరామం..**

విధి నిర్వహణలో ఆయనో తపస్వీ పదవీ విరమణోత్సవంలో వక్తలు కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి గ్రామ సర్పంచ్ నుండి వార్డు సభ్యులు, గ్రామ పెద్దల నుండి చిన్న పిల్లల వరకూ ఎక్కల్ దేవి భాస్కర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. 1986 లో తక్కళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో పార్ట్ టైమ్ స్వీపర్ గా నియమితులై నాటి నుండి నేటి వరకూ కోరుట్ల నుండి తక్కళ్ళపల్లి గ్రామానికి సైకిల్ పై 25కిలో మీటర్ల ప్రయాణం అనునిత్యం ఎండా,వాన అనేది లెక్కచేయకుండా రూ. 150 జీతంతో జీవితాన్ని, కుటుంబ భారం మోస్తూ నిస్వార్థం స్వీపర్ గా వినతికెక్కారు. తాను నేర్చుకున్న అక్షర జ్ఞానాన్ని పిల్లలకు ఓనమాలు నేర్పడానికి శ్రమించి తక్కళ్ళపల్లి ఊరు మన్ననలు పొందుతూ తనొక ఉపాధ్యాయుడిగా వెలుగొందాడు. ఊరి పొలిమేర మొదలు స్కూల్ లోకి వచ్చేదాకా ఊర్లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరి నోళ్లలో భాస్కర్.. భాస్కర్ నామ జపం చేసేలా తపస్విలా మారాడు. నేటికీ నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీతం, జీవితానికి గడిపి ఆఖరికి కేవలం రూ.04 వేల జీతంతో పదవి విరమణ పొందారు. నాలుగు దశాబ్దాల నిస్వార్థ ఉద్యోగి సేవాభావానికి రూ.04 వేల జీతం అందించి పదవీ విరమణోత్సవం నేటితో ఇక ముగిసింది. పదవీ వివరణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్ ఇక తమ ఊరుకు రారని తెలియగానే ఆ ఊరు పెద్దా చిన్నా తేడా లేకుండా దండలు కదిలి వచ్చి ఎక్కల్ దేవి భాస్కర్ పదవి విరమణోత్సవానికి హాజరయ్యారు ఊరుకు భాస్కర్ చేసిన సేవలు మనం చేసుకుంటూ నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితం లో తోడు నీడగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల బృందానికి, తక్కళ్ళపెల్లి గ్రామ ప్రజలకుఎక్కల్ దేవి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ రాజగంగారాం, గ్రామ ప్రజలతో పాటు పదవీ విరమణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్, తనయుడైన విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, కుమార్తెలు వానవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశండ్రగ్స్ రహిత కామారెడ్డి లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు

**రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: వివిధ శాఖల అధికారులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన (నకార్డ్), రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "డ్రగ్స్ రహిత కామారెడ్డి" లక్ష్య సాధనలో అన్ని ప్రభుత్వ విభాగాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు స్పష్టం చేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు సోషల్ మీడియా వేదికల ద్వారా చిన్న వీడియోలు, రీల్స్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకు నిరంతరం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. సమాజంలోని ప్రతి కుటుంబం, విద్యాసంస్థలు సమిష్టిగా పనిచేసినప్పుడే మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై జిల్లా ఎస్పీ కీలక గణాంకాలను వెల్లడించారు. 2024లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల 276 మంది మరణించగా, పోలీసులు , సంబంధిత శాఖలు తీసుకున్న చర్యల ఫలితంగా 2025లో ఆ సంఖ్య 225కి తగ్గిందని వివరించారు. మరణాల సంఖ్య తగ్గినప్పటికీ, భవిష్యత్తులో ప్రమాదాలను మరింత తగ్గించడం లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ క్రమంలో జిల్లాలోని ఆర్ ఒ బి, నేషనల్ హైవేస్ , పంచాయతీరాజ్ రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, ప్రమాదకర మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ రంగు చిప్స్ (రేడియం స్ట్రిప్స్) అమర్చాలని కలెక్టర్ , ఎస్పీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం

తెలంగాణ కెరటం ఏప్రిల్ 01 పటాన్చెరువు నియోజకవర్గం కాట శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై కాటా శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం స్తాయి గురించి మాట్లాడటం.. అంటే నీకు ఏ స్థాయి కావాలి హరీష్ రావు రాసిన స్క్రిప్ట్ వీళ్ళు మాట్లాడతారు అంతే దొంగల గురించి మాట్లాడటం సరి కాదని నేను హరీశ్ రావుకి చెప్పాను ఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలబడిన కుటుంబం మాది మా కుటుంబం పేరుతో కొన్ని కాలనీలు ఉన్నాయి చరిత్ర కలిగిన కుటు ంబం పై ఇష్టం వచ్చినట్లు మాట్లా డతారా కేసీఆర్ మా కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నాయి కాటా కుటుంబం రాజకీయ బిక్ష పెడితే నువ్వు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నావు నీకు స్తాయి అంటే పూటకు ఒక పార్టీ మరాలనా..? భూ కబ్జాలు చేయాలా..? మూడు సార్లు గెలిచిన నీకు రాజకీయం పై అవగాహన లేదు రాజశేఖర్ రెడ్డి..చనిపోయిన తర్వాత నీకు లీజు వచ్చిందని చెపుతున్నావు 62 సర్వే నంబర్ లో శంకర్ లాల్ కి కేటాయించటం నిజమే అదే సర్వే నంబర్ లో నీవు ప్లాట్లు చేసావ్ కదా అదే నెంబర్ ఎందుకు వేయలేదు 64, 65 సర్వే నంబర్ కు సంబంధించి ఆధారాలు ఉన్నాయి 453 సర్వే నంబర్లో గీతలు గీసుకొని అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నాడు ఇంద్రేశంలో 178 సర్వే నంబర్ లో కూడా ప్లాట్స్ వేయడానికి సిద్ధంగా ఉన్నావు అక్రమంగా వందల కోట్లు సంపాదించుకుంటున్నావు అధికారంలో ఉన్నాను అని అక్రమంగా ప్లాట్స్ వేసుకుని అమ్ముకున్నవు 62 సర్వే నంబర్ లో ఉ



న్న ప్లాట్లను వదిలిపెట్టం రెండు లక్షల జీతం ఉ న్నవాళ్ళు నీలాగా అంతటి ఆస్తులు సంపాదించలేక పోయారు అంత సంపాదన ఎలా వస్తుందో చెప్తే ఇబ్బందుల్లో ఉన్న వారికి చాలా ఉపయోగం ఉ ంటది ఈడీ అటాచ్ చేసిన పత్రాలు బహిరంగం చేస్తున్న అవసరం అయితే తలకాయ నరుకుంటా తప్ప నేను తీసుకున్న స్టాండ్ లో తప్పు లేదు చైర్మన్ పదవికి డబ్బులు తీసుకున్నాను అన్నావ్ నిరూపిస్తావా..మాట మీద నిలబడతావా నీవు చేసిన ఆరోపణలు నిజం అని నువ్వు నమ్మితే శివాలయంలో ప్రమాణం చేద్దాం రేపు బీరంగూడలో శివాలయంలో 11 ఉదయం పసుపు బట్టలతో ప్రమాణం చేద్దాం సిద్ధమా..? కార్యకర్తలతో సంబంధం లేకుండా ప్రమాణం చేద్దాం ఆ దేవుడే నిర్ణఇస్తాడు నా సర్పంచ్ పదవి తీప్పించింది గూడెం మహిపాల్ రెడ్డి, హరీశ్ రావు కదా నిన్ను నువ్వు కాపాడుకోవటానికి పార్టీలు మారే చరిత్ర నీది ఇద్దరి ఆస్తులు బైటకి తీరద్దాం...వేల కోట్లు ఎలా సంపాదించావో తెలుస్తుంది నాకు పది రోజులు ముందు బీ ఫారం ఇస్తే నీవు విజయం సాధించేవాడివా ఈ రెండు సంవత్సరాల్లో నీ అవినీతి బాగోతం బయట పెడతా రాష్ట్రంలో ఏ వ్యక్తిని అడిగినా నీ అవినీతి బాగోతం బయట పడుతుంది నీవు గెలిచిన మూడు సార్లు వెన్ను పోటు తోనే గెలిచావు హరీశ్ రావు స్థాయి అంటే పెద్ద గొప్పనా కేసీఆర్ ని అడిగితే తెలుస్తుంది కాటా కుటుంబం చరిత్ర పార్క్ స్థలాలను కూడా వదిలిపెట్టని చరిత్ర నీదిఅని మీడియా సమావేశంలో తెలిపారు.

# కేకే 5 ఉద్యోగులు ఉత్పత్తి రక్షణలో ఆదర్శం

## వందకు వందశాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. జిఎం రాధాకృష్ణ.



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 01,మందమర్రి టౌన్ మందమర్రి ఏరియాలోని కే కే 5 గని ఉద్యోగులు ఒకవైపుఉత్పత్తి మరోవైపు రక్షణలో ముందున్నారని ప్రమాద రహిత ఉత్పత్తికి పాటుపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ఏరియా జిఎం రాధాకృష్ణ తెలిపారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గని వందకు వందశాతం ఉత్పత్తిని సాధించినందుకుగాను గని పై నిర్వహించిన కార్యక్రమంలో అధికారులను ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ గని ఉత్పత్తి ఉత్పాదకతో పాటు రక్షణ విభాగంలో ముందు నిలుస్తుందని ప్రశంసించారు. దీనికి కారణం అధికారులు ఉద్యోగులు పరస్పర సహకారం వృత్తి నైపుణ్యం వల్లే సాధ్యమవుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఈ గానికి రెండు లక్షల టన్నులు లక్ష్యం నిర్దేశించగా 100% సాధించిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండు లక్షల 20వేల టన్నులు నిర్దేశించగా 100% ఉత్పత్తిని సాధించిందని చెప్పారు. ఇది గని అధికారుల ఉద్యోగుల సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని తెలిపారు. మూడు సంవత్సరాలు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి అదనపు ఉత్పత్తి కోసం కృషి చేస్తున్న ఈ గని ఉద్యోగులు అధికారులు ఏరియాలోని గనుల డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఏరియా అభివృద్ధిలో కూడా కేకే5 గని ఉద్యోగులు అధికారులు ముందుండాలని తెలిపారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమయంతో సంబంధం లేకుండా విధులు నిర్వహించాలని అప్పుడే ప్రగతి వైపు పయనిస్తామని చెప్పారు.సింగరేణి ఉద్యోగుల ఆరోగ్యం సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేకే వన్ గ్రూప్ ఏజెంట్ రాంబాబు, గని మేనేజర్ శంభూనాథ్ పాండే రక్షణ అధికారి రమేష్,సంక్షేమ అధికారి ఏ రవళి, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, కే కే 5 గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సమీక్ష (సార్ --2025) కార్యక్రమానికి సంబంధించిన ముఖ్య సూచనలపై -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: అధ్యక్షతన బుధవారం మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో సార్ --2025 ప్రక్రియలో భాగంగా ఓటర్ల వర్గీకరణ, నమోదు, ధృవీకరణ చర్యలను సమగ్రంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగింది. కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓటర్లను నాలుగు ప్రధాన వర్గాలుగా విభజించినట్లు వివరించారు:

**కేటగిరీ --ఏ:** 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, వయస్సు 39 సంవత్సరాల పైబడిన వారు మరియు 2002 ఓటర్ జాబితాలో కూడా నమోదు ఉన్న వ్యక్తులు.

**కేటగిరీ --బి:** 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, వయస్సు 39 సంవత్సరాల పైబడిన వారు అయితే 2002 ఓటర్ జాబితాలో నమోదు లేని వ్యక్తులు.

**కేటగిరీ --సి:** 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు గల ఓటర్లు.

**కేటగిరీ --డి:** 2025 సంవత్సరపు ఓటర్ జాబితాలో నమోదై, 18 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువ ఓటర్లు.జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ, ప్రతి వర్గానికి చెందిన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా సేకరించి, ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితాను నవీకరించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. డూప్లికేట్ నమోదు, మరణించిన వారి పేర్లు, చిరునామా మార్పులు వంటి అంశాలను గుర్తించి సరిచేయాలని సూచించారు.అంతేకాకుండా, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ స్థాయి ఏజెంట్లు (బ్లా లు)ను తప్పనిసరిగా నియమించాలని, వారితో సమన్వయం చేసుకుంటూ ఓటర్ జాబితా పరిశీలన, సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద బ్లా లు చురుకుగా పనిచేయడం ద్వారా తప్పులు తగ్గి, ఖచ్చితమైన ఓటర్ జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత పెంపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించబడాలని, ప్రతి దశలో స్పష్టత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ డి ఓ యన్ వి గిరి, ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఎస్పీ, కామారెడ్డి కార్యాలయం నూతన ఛాంబర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1:కామారెడ్డి ఏఎస్పీ కార్యాలయంలోని పాత ఛాంబర్‌ను ప్రజల సౌకర్యార్థం మరియు కార్యాలయ అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో పునరుద్ధరించడం జరిగింది. ఆధునీకరించిన ఈ నూతన ఛాంబర్‌ను ఈరోజు జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారికంగా ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు/భాదితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ప్రశాంతమైన మరియు మెరుగైన వాతావరణం ఉండేలా ఈ మరమ్మత్తులు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కార్యాలయాలు ప్రజలకు భరోసా ఇచ్చేలా ఉండాలని, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అధికారుల పనితీరులో మరింత పారదర్శకత, వేగం పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు చేరువగా ఉంటూ వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని ఆయన వివరించారు. కార్యాలయ ఆధునీకరణ వల్ల అటు సిబ్బందికి, ఇటు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కే. నరసింహ రెడ్డి గారు, కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీసఫ్), ఎస్ఐలు ( ఎస్ ఐ ఎస్ ) మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొల్ల కుర్మలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ వెంటనే ప్రారంభించాలి



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి( ఏప్రిల్) :01 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నాగారం గ్రామంలో ఆర్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గొర్ల మేకల పెంపక దారుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జిఎంపియస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా గత అసెంబ్లీ ఎన్నికల మెనిపెస్టోలో గొల్ల కుర్మలకు100 రోజుల్లో ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ హామీని వెంటనే ప్రారంభించాలని గొర్రెల,మేకల పెంపందార్ల సంఘం జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు +వీూా సమావేశంలో నర్సింహ్మా మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా అమలు చేయలేదని విమర్శించారు.వరుసగా ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో ?700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందనే సాకుతో రెండున్నర సంవత్సరాల కాలంగా గొర్రెలు పంపిణీ నిలిపివేసిందని అన్నారు.అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.గొర్రెల మేకల పెంపకందారులు అనేక సంవత్సరాలు జిఎంపియస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 559,1016,64 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని,జిల్లా పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీగా 42 పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,ఇప్పటికే ఉన్న వెటర్నరీ డాక్టర్లు గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండాలని,పశు వైద్యశాలల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు.గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు,జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,నారి వెంకటేశం పాల్గొన్నారు.

# కుల వివక్ష నిర్మూలనకు దిశగా నర్సంపల్లి గ్రామంలో బుధవారం సమగ్ర సామాజిక సమానత్వ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: గ్రామంలోని దళితులకు అన్ని దేవాలయాలలో ప్రవేశం కల్పించడం, సహపంక్తి భోజనాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఈ సందర్భంలో చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రవి, డీటీడివో సౌజన్య, తహసిల్దార్ హిమబిందు, ఇతర సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వాన్ని ప్రతిపాదించిందని, సమాజంలో కులాల ఆధారంగా ఉన్న వివక్షలు, విభేదాలు పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న కుల వివక్షను నిర్మూలించడానికి ప్రభుత్వం, అధికారులు ,ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాలయాలు, సామాజిక కార్యక్రమాలు, పండుగలు వంటి అన్ని వేదికలలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.కుల వివక్ష లేదా దళితులపై ఏ విధమైన అన్యాయం జరిగినా, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమానత్వం, సామాజిక న్యాయం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామాల్లో సామాజిక ఐక్యత పెంపొందించుకోవాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్, అధికారులు, ప్రజలు కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భగుడిలోకి అన్ని వర్గాల ప్రజలు కలిసి ప్రవేశించడం ద్వారా సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యం వహించారు.అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించడం ద్వారా కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సందేశం పంపించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సామరస్య వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించింది.కార్యక్రమం విజయవంతం కావడంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో కృషి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించిన కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 1 : నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు కమ్మర్ పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా, బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వారి కష్టాలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పి, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ఎంతో ముఖ్యమని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో కట్టుదిట్టమైన భద్రత బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు కొండగట్టు హనుమాన్ ఆలయంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయ పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు, భక్తులు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో సోదాలు నిర్వహించి అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టారు. భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండవసారి సురభి నవీన్ నియామకం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు సురభి నవీన్ కుమార్ ను నియమిస్తూ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. కోరుట్ల నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, బిజెపి పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సురభి నవీన్ నియామకం పట్ల కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు, సురభి నవీన్ అనుచరులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదింటి పెళ్లి కూతురికి పుస్తె మట్టలు అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: కామారెడ్డి నియోజకవర్గం లోని ఇస్రోజివాడి గ్రామంలో సోమవారం సాయిలు భూదేవి కుమార్తె సౌందర్య ఇంట్లో పరిస్థితి బాలేనందున పెళ్లికూతురు తల్లి మరి కుటుంబ సభ్యులు ఇస్రోజివాడి గ్రామ ప్రజలు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారిని కోరగా వెంటనే స్పందించి ఇస్రోజివాడి గ్రామానికి వెళ్లి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు జూలూరి సుధాకర్,నిమ్మ విజయకుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,పంపరి లక్ష్మణ్,మాజీ కౌన్సిల్, పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, సాయి బాబా, ప్రణీత్,అజీజ్,వార్డ్ మెంబర్లుఉన్నారు,కోటి,బండారి శ్రీకాంత్, బల్ల శ్రీనివాస్,అరుణ్,పండు శ్రీకాంత్,శేఖర్, ఉన్నారు.

## ఎకీన్పూర్ లో 06,వ వార్డు కార్యాలయాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఎకీన్పూర్ లో 06,వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. వార్డు ప్రజలకు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువస్తే, సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహద్, కౌన్సిలర్లు రెంజర్ల కళ్యాణి, తెడ్డు శ్రీజ విజయ్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి: డిప్యూటీ కమిషనర్‌కు వినతి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 1: మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ 8వ డివిజన్ పోచారం గ్రామ ప్రధాన రహదారి సమస్యలతో పాటు గ్రామంలో నెలకొన్న పలు మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో పోచారం బొడ్డురాయి నుండి డివిజన్ కార్యాలయం వరకు గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్‌కు గ్రామ సమస్యలపై వివరించారు. జోడిమెట్ల నుండి పోచారం వరకు ఉన్న ప్రధాన రోడ్డు ఒకవైపు డ్రైనేజీ పనుల కోసం పూర్తిగా తవ్వడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గత కొన్ని నెలలుగా ఒకే వైపు నుండి వాహనాలు వెళ్లాల్సి రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడం, మరియు దోమల బెడద విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి తవ్వకాల వల్ల ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేసి, రోడ్డును పునరుద్ధరించాలని సామల సందీప్ రెడ్డి, యువ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సామల బుచ్చిరెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బద్దం నర్సింహా రెడ్డి, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ఎస్. కొండల్ రెడ్డి, కనకచారి, జి. నరేష్, ఎస్. సత్తిరెడ్డి, ఎం. మహేందర్ రెడ్డి మరియు ఇతర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కే.కే.ఓ.సీపీ కార్మికులకు మజ్జిగ పంపిణీ జీ.ఎం ఎన్ రాధాకృష్ణ



తెలంగాణ కెరటం, ఏప్రిల్ 01,మందమర్రి టౌన్ పెరుగుతున్న ఎండల దృష్ట్యా కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, మందమర్రి ఏరియాలోని కేకేఓసీపీ (కేకే ఓ సి పి) ప్రాజెక్టులో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని జనరల్ మేనేజర్ రాధాకృష్ణ బుధవారం ఘనంగా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.చారిత్రాత్మక రికార్డు: ఒక్కరోజే 10,909 టన్నుల బొగ్గు రవాణా జరిగిందని,ఈ సందర్భంగా జీ.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ కేకేఓసీపీ సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు రికార్డు స్థాయి డిస్పాచ్ గత మార్చి 31, 2026 నాడు కేకేఓసీపీ ఏకంగా 10,909.44 టన్నుల బొగ్గును రవాణా (డిస్పాచ్) చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అలాగే మార్చి 2026లో సాధించిన 2,30,464 టన్నుల అత్యధిక నెలవారీ డిస్పాచ్ మరో ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి ఇదే అత్యధిక ఒక్కరోజు డిస్పాచ్‌గా నమోదు కావడం విశేషమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా మొత్తం ఉత్పత్తి పురోగతిలో కేకేఓసీపీ కీలక పాత్ర పోషిస్తోందని, ఇక్కడి పనితీరు సంస్థ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.మార్చి నెలలో సాధించిన ఈ భారీ విజయం కేవలం ఉద్యోగుల క్రమశిక్షణ, నిబద్ధత సమిష్టి కృషి వల్లే సాధ్యమైంది. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరిన్ని లక్ష్యాలను చేరుకోవాలి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం తో పాటు ఎం. మల్లయ్య (ప్రాజెక్ట్ ఆఫీసర్) ఎన్. వెంకటవంశీధర్ (ప్రాజెక్ట్ ఇంజనీర్), ఎస్. రమేష్ (సీఎంఓఏఐ మందమర్రి అధ్యక్షుడు), రాజేష్ కుమార్ యాదవ్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ), కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సహకార సంఘాలు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆదేశించారు. జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లపై సహకార శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. రైతులకు 48 గంటల లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో సహకార ఆధ్వర్యంలో 300 పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. సదస్సులో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లా రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో సహకార సంఘాల పాత్ర కీలకం అని అన్నారు. పౌర సరఫరాల శాఖ కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ..ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సహకార శాఖ అధికారులు, సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## హోంగార్డు అనుమానాస్పద మృతి



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 1):నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ చెంచు గూడెం గ్రామానికి చెందిన తిరుగుడు భయన్న (45) మృతి అచ్చంపేటలో ఆత్మహత్యకు పాల్పడ్డాడని సమాచారం. కోడేరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న భయన్న సలేశ్వరం జాతర బందోబస్తు విధులకు వెళ్లిన సందర్భంగా ఘటన జరిగింది. మృతదేహాన్ని అచ్చంపేట నుంచి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి మర్చురీకి తరలించారు. హోంగార్డ్ బయన్న మృతి హనుమాన్ ఆస్పదంగా మారింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.మృతుడికి భార్య, ఇద్దరు వివాహిత కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని సమాచారం.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్01 స్థానిక గోఖఫస్లవాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గోఖఫస్లవాద్ హెచ్ సీ లో స్వపరిపాలన దినోత్సవమును ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యయులు .సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విద్యాబుద్ధులు నేర్పే గురువులుగా మారి అలరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి.వెంకటస్వామి మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరపటం వలన విద్యార్దులకు విద్యావ్యవస్థ పై మంచి అవగాహన వస్తుందని తద్వారా వారిలో విద్య పట్ల ఉత్సాహం పెరుగుతుంది అని తెలిపారు.అలాగే గురువులైన విద్యార్థులను మెచ్చుకోవడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలని గురుంచి తల్లితండ్రులకు వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అరుణ,స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొనడం జరిగింది.

## హనుమాన్ జయంతి శోభా యాత్రను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించలి




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: తేది 2.4.2026 నాడున హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించబడే శోభా యాత్ర నేపథ్యంలో జిల్లా పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆదేశాల ప్రకారం తేది 02.04.2026 న ఉదయం 6:00 గంటల నుండి తేది 03.04.2026 నాడు ఉదయం 6:00 గంటల వరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వైన్ షాపులు టాడీ షాపులుటాడీ డిపోలుఇంఫల్ (ఎ 4) షాపులు 2బి బార్లు మూసి ఉంచడం జరుగుతుంది. హనుమాన్ జయంతి శోభా యాత్రను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఈ చర్యలు తీసుకోబడినవి.హనుమాన్ శోభా యాత్ర నిర్వాహకులు, ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావలసిందిగా కోరడమైనది.

## 02 లక్షల 50 వేల ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : జగిత్యాల పట్టణ 32,వ వార్డుకు చెందిన కోనపురం సత్తమ్మ అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, స్థానిక వార్డు నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే సత్తమ్మ కుటుంబ సభ్యులకు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 02 లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రానున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### -డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: బుధవారం మినీ సమావేశ మందిరంలో అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.వేదిక వద్ద కూర్చునే సౌకర్యాలు, త్రాగునీరు, భోజన ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం లో యాకల్ప్ మధుమోహన్, ఆర్ డి ఓ యన్ వి గిరి, సంఘ సభ్యులు, ఎస్ సి కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో అడ్లూరి జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడ్వాల జ్యోతి లక్ష్మణ్, ఏఎంసీ మార్కెట్ గడ్డం నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ జన్మోత్సవ సమితి సభ్యులతో సమన్వయ సమావేశాలు నిర్వహించిన పోలీస్ అధికారులు




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్01 వికారాబాద్ జిల్లావ్యాప్తంగా రేపు నిర్వహించనున్న హనుమాన్ జయంతి వేడుకలు మరియు శోభాయాత్రల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం సర్వసిద్ధమైంది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశానుసారం.. పరిగి, తాండూరు, వికారాబాద్ డివిజన్ల పరిధిలో డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్ఐల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీలు, హనుమాన్ జన్మోత్సవ సమితి సభ్యులతో సమన్వయ సమావేశాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడు తూ, హనుమాన్ జయంతి శోభాయాత్రలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించారు. పోలీసులు నిర్దేశించిన మార్గాల్లోనే యాత్రలు సాగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. యువత, నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, ప్రజలు కూడా పోలీసులకు మద్దతుగా నిలవాలని కోరారు. యాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు, ముఖ్యంగా అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ఉత్సవ కమిటీలు తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు. హనుమాన్ జయంతి వేడుకలు జిల్లాలో మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని, ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే 'డైల్ 100' లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రాజక్కపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేసిన వెటర్నరీ డాక్టర్ శ్రీ ప్రియ అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ధోరిశెట్టి మల్లేశం



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 01 జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం రాజక్కపల్లి గ్రామంలో బుధవారం వెటర్నరీ డాక్టర్ శ్రీ ప్రియ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎద్దులు, గేదెలు, లాగెలు మరియు దూడలకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం హాజరై ప్రారంభించారు ఈ టీకాల కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీప్రియా, అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొని పశువులకు టీకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోచయ్య, పాలకవర్గ సభ్యులు బొడ్డు రమేష్, బి.తిరుపతి, అలాగే రైతులు పతిపాక మల్లేశం, ఎర్రోళ్ల సతీష్,బి . పోచయ్య,బోడకుంటి శ్రీకాంత్, రాజయ్య, సత్తయ్య మోతుకూరి లక్ష్మణ్, బి . సంతోష్ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే మొట్ట మొదటి స్పోర్ట్ష్ హ్యాకథన్ క్రీడాల్లో విజయం సాధించిన - కామారెడ్డి జిల్లా క్రీడా కారులను అభినందించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: క్రీడలు,సాంకేతికత, ఆవిష్కరణలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విశేష పతకాలు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్అభినందించారు.గచ్చిబౌలి స్టేడియంలో 24 గంటల పాటు నిరంతర కార్యక్రమంగా నిర్వహించిన ఈ వినూత్న స్పోర్ట్స్ హ్యాకథాన్ లో రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు, క్రీడాకారులు,స్టార్టప్ లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని మొత్తం 2,132 ఆవిష్కరణలను రూపొందించారని తెలిపారు. యువతలో సృజనాత్మకతను వెలికి తీసే ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల్లో పనితీరు,మెరుగుదల,శిక్షణ విధానాలు,ఫ్యాన్ ఎంగేజ్ మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ వంటి విభాగాల్లో కొత్త దారులకు ఈ ఆవిష్కరణలు బాట వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు అవని రెడ్డి మరియు ఆరాధ్య రెడ్డి గోల్డ్ మెడల్ అండర్ 17 గర్ల్స్ డబుల్స్,2కే రన్ మరియు కరాటె లో ధనుష్ కుమార్ అండర్ 14 లో గోల్డ్ మెడల్, శ్రీ వెంకట్ సిల్వర్ మెడల్ అండర్ 9 బాయ్స్ సింగిల్స్,జై ప్రీత్ మరియు జిశాన్ కాంస్య పతకం అండర్ 13 బాయ్స్ డబుల్స్,విష్ణు మరియు నియాన్ కాంస్య పతకం అండర్ 15 బాయ్స్ డబుల్స్,చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ సింగిల్స్,అక్షర మరియు చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ డబుల్స్ లో విజయం సాధించిన వారిని కలెక్టర్ అభినందించారు.అంతే కాకుండా జిల్లాలో క్రీడాకారులను వెలికి తీసి వారిని స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన (టిటా) తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ చెల్లాపురం శ్రీకాంత్ నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్, కోచ్ సందీప్ గౌడ్,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం తో ఆదర్శంగా నిలిచిన ధర్మారావుపేట గ్రామం

### -తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరం
### -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి, వార్డు సభ్యులు,యువజన సంఘాల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేశారు.47 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత సామల సంతోష్ రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరంలో 51 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ షేక్ ఉమర్,ఉప సర్పంచ్ లు,యువ పాలకవర్గం తలసేమియా వ్యాధి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి కామారెడ్డి జిల్లాకే ఆదర్శంగా నిలవడం జరిగిందని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ చిన్నారులకు ప్రతి 15 రోజులకు రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను, స్టీల్ వాటర్ బాటిల్ లు,టిఫిన్ బాక్స్ లను అందజేసిన దాతలు కమ్మరి ప్రవీణ్,దోమకొండ శ్రీనివాస్,మందుల రామచంద్రం లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకన్న,ఎల్లంకి సుదర్శన్,నంగునూరి కాశీనాథం గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

## గిరిజన విద్యార్థుల మధ్య మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

### ధర్మారం మినీ గురుకులంలో కేక్ కట్ చేసిన మంత్రి అడ్లూరి..
### పాఠశాలను పదవ తరగతి అప్ గ్రేడ్ చేస్తానని హామీ..



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 01 రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు మరియు వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ తన జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ( పెద్దపల్లి జిల్లా ) ధర్మారం మండల కేంద్రంలోని మినీ గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మినీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు నూతన కిచెన్ షెడ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యకు ప్రధాన ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరి చేసిందని మంత్రి అడ్లూరి తెలిపారు.ధర్మారం మండలంలోని గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రాజకీయంగా తొలిసారి అవకాశం కల్పించిన ధర్మారం మండలం పై తనకు ప్రత్యేక గౌరవం ఉంటుందని మంత్రి తెలిపారు. గెలిచినా ఓడిన ధర్మారం మండల ప్రజలు తన వెన్నంటి ఉన్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మారం మండలానికి ఇప్పటికే ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, రానున్న రోజుల్లో డిగ్రీ కళాశాల మంజూరుకి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళతో పాటు పరీక్షలకు హాజరైన విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అడ్లూరి జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 01 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహిసిల్ చౌరస్తా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ..మంత్రి లక్ష్మణ్ కుమార్ చిన్ననాటి నుండి రాజకీయాల వైపు ఆసక్తి చూపాడని, సామాన్య కార్యకర్త నుండి ఎన్ఎస్యుఐ కార్యకర్త నుండి అధ్యక్షునిగా పదవులు నిర్వహించి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా పదవులు నిర్వహించి, ఈరోజు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడం గర్వకారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షుడు తుమ్మల గంగారం మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ, అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ, కౌన్సిలర్ దూమల రాజకుమార్ మాదిగ, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు దూమల గంగారం మాదిగ, సంగేపు ముత్తు మాదిగ, చిర్ర లక్ష్మణ్ మాదిగ, బీ.సీ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, మరంపల్లి శంకర్ మాదిగ, నక్క సతీష్ మాదిగ, దుమాల రమేష్ మాదిగ, బదనపల్లి రాజేష్ మాదిగ, కండ్ల పెల్లి ఉప సర్పంచ్ చంద్రశేఖర్ రావు, ముఖినిపెల్లి తిరుపతి, మీసాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# త్రిమూర్తి సీడ్స్ కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి( ఏప్రిల్):01 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చింత బావి దగ్గర బోళ్ళ కిష్టయ్య రైతు పొలంలో త్రిమూర్తి కంపెనీ వారి సీడ్స్ 5556 వరి రకం వేయడం జరిగింది. ఈ వరి రకంలో మెడమెరుపు మోగి పురుగు వేరు కుళ్ళు వివిధ రకాల చీడపీడల నుండి తట్టుకునే శక్తి ఈ సీడ్స్ కు ఉందని ఈ సీడు వరి రకం 5556 రకం బాగా పిలకలు వచ్చి గింజలు పూర్తిస్థాయిలో పాలు పోసుకున్నాయని రైతు బోళ్ల కృష్ణయ్య అన్నారు. ఈ రైతు అవగాహన సదస్సులో త్రిమూర్తి సీడ్స్ కంపెనీవారు. యాజమాన్యం వలిగొండ ఫెర్టిలైజర్ షాప్ యజమానులు వలిగొండ ఉప సర్పంచ్ మల్ల మాధవి వెంకటేష్. రైతులు మల్లారెడ్డి సత్తిరెడ్డి వివిధ గ్రామాల రైతులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 01 తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓరుగాల అరుణ శ్రీనివాస్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫౌల్ట్రీ యాజమాన్యం పై ఉప్పల్ చికెన్ దుకాణం దారుల పోరాటం.. మార్జిన్ తగ్గించి మా పొట్టకొట్టద్దు..

**చికెన్ షాపు యజమానుల పోరాటానికి : మందుముల పరమేశ్వర్ రెడ్డి మద్దతు**



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ చికెన్ దుకాణాల యజమానుల అసోసియేషన్ ప్రతినిధులు పౌల్ట్రీ రంగంలో కార్పొరేట్ కంపెనీలు తమకు రావలసిన మార్జిన్(లాభం)లో కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ బుధవారం 01/04/26న స్వచ్ఛందంగా చికెన్ దుకాణాలు బంద్ చేసి నిరసన తెలుపుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- తాను ఉప్పల్ చికెన్ షాపుల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి అలాగే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సహకరించాలని చికెన్ దుకాణాల యజమానులకు భరోసా కల్పించారు.

## కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో భార్య వేధింపులతో భర్త హత్మహత్య

**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా శ్రీ లక్ష్మీ ఎన్క్లేవ్, అహ్మద్‌గూడ, కీసర మండలానికి చెందిన పి. వీణపాణి మరియు ఆమె భర్త జోసెఫ్ వినోద్ కుమార్ మధ్య గత కొంతకాలంగా విభేదాలు మరియు గొడవలు కొనసాగుతున్న నేపథ్యంలో, తేదీ: 31.03.2026 న ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. అదే రోజు సాయంత్రం సుమారు 7:30 గంటలకు పసల ఆరోగ్యమయ్య వారు పోలీస్ స్టేషన్‌కు హాజరై, తన కుమారుడు డా. పసల జోసెఫ్ వినోద్ కుమార్ (వయసు: 40 సంవత్సరాలు) ఎశీష్‌శీతీ, తన భార్య వీణపాణి చేత మానసిక వేధింపులకు గురై, తేదీ: 31.03.2026 న మధ్యాహ్నం సుమారు 3:00 గంటలకు ఔటర్ రింగ్ రోడ్, రాంపల్లి దయరా వద్ద తన కారులో గుర్తుతెలియని ఇంజెక్షన్ ద్వారా ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు చేయగా, కీసర పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేయబడింది.ప్రస్తుతం ఈ రెండు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. మరణించిన జోసెఫ్ వినోద్ కుమార్ మృతదేహానికి పోస్టుమార్టం పరీక్ష (శవీజు) నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించబడింది. ఈ రెండు కేసులను అనుసంధానించి, సంబంధిత అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, సాక్ష్యాధారాల ఆధారంగా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని కీసర సి ఐ ఆంజనేయులు తెలిపారు.

# న్యాయవాదుల రక్షణకు చారిత్రాత్మక బిల్లు -- రవి రాజ్ రాథోడ్ అభినందనలు..



**కాప్రా మండలం** తెలంగాణ కెరటంమేడ్చల్ జిల్లా తెలంగాణ శాసనసభలో ఆమోదం పొందిన తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ బిల్, 2024పై న్యాయవాది మరియు ఎన్‌బీఎంఐ మెడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు న్యాయవాదులు మరియు వారి కుటుంబ సభ్యులపై జరిగే దాడులను నివారించేందుకు కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి , సంబంధిత మంత్రులు మరియు తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టం అమలుతో న్యాయవాదుల్లో నమ్మకం పెరుగుతుందని, న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు.

## నాగారం లోని బీఫ్ దుకాణాన్ని తొలగించండి.. బిజెపి అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం..

**గోవును పూజించే చోటా బీఫ్ దుకాణాన్ని సహించం బీజేపీ నాయకులు...**



**కీసర మండలం** తెలంగాణ కెరటంమేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నాగారం--రాంపల్లి చౌరస్తాలో అక్రమంగా నడుస్తున్న బీఫ్ షాప్‌ను తొలగించాలనే డిమాండ్‌తో కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఆంజనేయులు కి, అలాగే ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ, సనాతన ధర్మంలో గోమాతను ఆరాధ్య దైవంగా భావిస్తారని, కోట్లాది హిందువులు ప్రతినిత్యం పూజించే ప్రత్యక్ష దైవమని తెలిపారు. గోమాతలో సకల దేవతలు నివసిస్తారని పేర్కొన్నారు. అటువంటి గోమాతను మన కళ్లముందే హత్య చేసి అమ్మే పరిస్థితి రావడం బాధాకరమని, దీనిని



ప్రతి భారతీయుడు, ముఖ్యంగా హిందువులు ఖండించాలని పిలుపునిచ్చారు. అలాగే గోమూత్రం ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులపై కూడా ఉపయోగకరమైన ఫలితాలు ఉన్నాయని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయని తెలిపారు. గోమాతను ప్రతి ఒక్కరూ రక్షించాలని, గోవు భారతీయ ఆత్మగా పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే సంబంధిత అధికారులు నాగారం డివిజన్ లోనీ ఈ బీఫ్ షాప్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతి పత్రం అందాచేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఈ బీఫ్ షాప్ ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్ , ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజ్ యాదవ్, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో డబుల్ బెడ్ రూమ్ సమస్యలపై గళమెత్తిన కుత్బుల్లాపూర్ “ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్” కి ధన్యవాదాలు....





**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం:బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల కో ఆపరేటివ్ సొసైటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ 2026-27 సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో “ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని” సమస్యలపై “కుత్బుల్లాపూర్ ప్రజల గొంతుకై” ప్రభుత్వాన్ని ప్రశ్నించి చర్చ జరిగేలా చేసినందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కి” ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధి, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తన ధ్యేయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, 2బిహేచ్కె సొసైటీ సభ్యులు దేవ కుమార్, ముస్తఫా, జహంగీర్ భాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బిఅనునిత్యం ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్** తెలంగాణ కెరటం:బుధవారం కుత్బుల్లాపూర్ లోని బాదురుపల్లి నుంచి దూలపల్లి వెళ్లే ఫారెస్ట్ రోడ్డు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కి తొందరగా ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న పనులను తొందరగా ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో.. మాజీ కార్పొరేటర్ గౌరీష్ , మాజీ సర్పంచ్ మైసగిరి శ్రీనివాస్ , మన్నె రాజు చైర్మన్ ఫిషరీస్ మేడ్చల్ జిల్లా, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ రషీర్, సంజీవ్ రెడ్డి, మిగతా ముఖ్య నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net